# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘనపూర్/మార్చి 24 (జర్నలిస్ట్ వార్త) :**
చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని దేవాలయ ఈవో లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి అష్ట దళ పాద పద్మారా ధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516రూపాయలు చెల్లించి అష్టదళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యని ర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గణగోని రమే శ్,సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్,కృష్ణ , మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డు ఉద్యోగులకు అన్యాయం!

## వాలిడేషన్ బిల్లుకు వ్యతిరేకంగా వినతిపత్రం



**ధర్మసాగర్/మార్చి 24 (జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలిడేషన్ బిల్లు రిటైర్డు ఉద్యోగుల భవిష్యత్ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ధర్మసాగర్ మండల శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఆర్థిక బిల్లులో భాగంగా మార్చి 25, 2025న పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఇప్పటికే లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిందని, దీని వల్ల 01-01-2026లోపు రిటైర్ అయిన ఉద్యోగులకు భవిష్యత్ పీఆర్సీ ప్రయోజనాలు లేకుండా పోతాయని పేర్కొంది. 01-01-2026 తరువాత రిటైర్ అయ్యే ఉద్యోగులకు మాత్రమే ఈ లాభాలు వర్తింపజేయడం తీవ్ర వివక్షతకు దారి తీస్తుందని విమర్శించింది.ఉద్యోగులను ఈ విధంగా విభజించడం రాజ్యాంగ విరుద్ధమని, ఇప్పటికే సుప్రీంకోర్టు 1980లో ఇచ్చిన తీర్పును కేంద్రం పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది.వాలిడేషన్ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ మార్చి 25న ఉదయం 11 గంటలకు తహసీల్దార్ ద్వారా వినతిపత్రం సమర్పించనున్నట్లు సంఘం ప్రకటించింది.ఈ మేరకు సంఘం కార్యదర్శి బి. పాపిరెడ్డి తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల మహాసభకు ఆహ్వానం


## కడియం శ్రీహరి సానుకూల స్పందన



**హన్మకొండ/మార్చి 24 (జర్నలిస్ట్ వార్త):** భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 7న జనగామ జిల్లాలో నిర్వహించనున్న మహాసభకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని ఆహ్వానించారు. బీఎన్ఆర్కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపెల్లి చంద్రం నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కడియం శ్రీహరి ఆహ్వానాన్ని స్వీకరిస్తూ మహాసభకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.అనంతరం హన్మకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాసభకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా దరిపెల్లి చంద్రం మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నో మహాసభలు నిర్వహించినప్పటికీ ప్రజాప్రతినిధులు, మంత్రులు పాల్గొన్న సందర్భాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈసారి జనగామ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలందరూ తప్పకుండా మహాసభకు హాజరయ్యేలా ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా ఆహ్వానించాలని నిర్ణయించినట్లు తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకు 1996 చట్టం అమలు చేయడం ఎంత ముఖ్యమో, దాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయించుకోవడం కూడా అంతే బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు సైనికుడిలా ముందుండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సంఘం అభివృద్ధిలోకి తీసుకురావాలి

## మాజీ ఎంపీటీసీ గొర్రె అదాం



**మార్చి 24 (జర్నలిస్ట్ వార్త):**
సంఘంలో 5540 సభ్యులు ఉన్నప్పటికీ సొసైటీ ముల్కనూర్ సొసైటీ బ్యాంకు కంటే ఎల్కతుర్తి సొసైటీ ముందుగా ఏర్పడ్డది ఎందుకు అభివృద్ధి కాలేక పోయింది చైర్మన్లు పాలకవర్గం సరైన పద్ధతిలో లేకపోవడం సంఘాన్ని గాడిలో పెట్టకపోవడం వ్యక్తిగతంగా రుణాలు ఇవ్వడం చేతికొచ్చినట్టు దోచుకోవడం లాంటివి ఏర్పడడం వల్ల వెనుకబడిందని అన్నారు సభ్యులందరూ ఏకధాటిగా ఉండి లాభాల బాటలో నడిపించి చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు పాలకవర్గం అభివృద్ధి దశలో తీసుకువెళ్లినట్లయితే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సభ్యులతో పాటు కొత్త రైతు కుటుంబాలను సభ్యతనిచ్చి సభ్యుల ను చేర్చుకోవడం వలన సంగం మరింత అభివృద్ధి చెందుతుందని రైతులకు దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలను ఇచ్చి సంఘం అభివృద్ధిలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న అప్పు పత్రాలను పరిశీలించి వెంటనే వసూలు చేయాలని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా ప్రతి ఒక్క సభ్యునికి సంఘంలో జరుగుతున్న విషయాలను తెలుపాలనిఅన్నారు.

# ఇన్నాశమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్





**స్టేషన్ ఘన్పూర్/మార్చి 24( జర్నలిస్టు వార్త) ,**
ఇన్నాశమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు,యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ మంగళవారం రోజున మృతురాలి ఇంటికి వెళ్లి
చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించా రు.స్టేషన్ ఘనపూర్ విచారణ గురువు ఫాదర్ ఆగస్టీన్ రెడ్డి తల్లి ఇన్నాశమ్మ ఇటీవల మరణించి న విషయం తెలుసుకొని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి స్వగృహమైన షాద్నగర్ లో మృతురా లి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట వరంగల్ మేత్ర సేన ఇంచార్జ్ రెఫెరల్ ఫాదర్ విజయపాల్ రెడ్డి ఫాథర్ ప్రతాప్, జనగామ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, పెద్ద సంఘులు చింత శ్రీను, సింగపురం రాజయ్య, రాజకుమార్ గారు, చంద్రమౌళి , మారేపల్లి ప్రసాద్ , ఆకారపు అశోక్ , తరున్, సులోచన , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల దందా బహిర్గతం!

## స్టాక్ లేదంటూ మోసం.. బ్లాక్‌లో అమ్మకాలు జోరుగా



**తల్లాడ/ మార్చి 24 (జర్నలిస్ట్ వార్త):**
మండలంలో వంట గ్యాస్ సిలిండర్ల పేరుతో భారీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. సామాన్యులకు స్టాక్ లేదంటూ తిరస్కరిస్తూ, వెనకదారిలో బ్లాక్ మార్కెట్‌కు సిలిండర్లు మళ్లిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ కొరత ఏర్పడిన వేళ, కొందరు డీలర్లు దీనిని డబ్బు దందాగా మార్చుకున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. సిలిండర్ బుకింగ్ చేసినా సరే, డెలివరీ కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, అదనపు డబ్బులు చెల్లించే వారికి మాత్రం గుట్టుచప్పుడు కాకుండా సిలిండర్లు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా రూ.900950 మధ్య లభించాల్సిన సిలిండర్, బ్లాక్ మార్కెట్‌లో రూ.1800 నుంచి రూ.2200 వరకు అమ్ముడవుతోందని సమాచారం.ఈ అక్రమ దందా ఖమ్మం జిల్లా తల్లాడ, వైరా, ఏన్కూర్ ప్రాంతాల్లో విస్తృతంగా కొనసాగుతున్నట్లు ప్రచారం. కొందరు డీలర్లు గృహ వినియోగ సిలిండర్లను హోటళ్లకు మళ్లిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిద్రపోతున్నారా అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. వెంటనే దాడులు నిర్వహించి అక్రమాలను అరికట్టి, సామాన్యులకు సకాలంలో గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌కు ఆమోదం


## న్యాయవాదుల భద్రతకు చారిత్రాత్మక నిర్ణయం: కొక్కొండ రమేష్



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మార్చి 24 (జర్నలిస్ట్ వార్త):**
చాలాకాలంగా న్యాయవాదులు ఎదురుచూస్తున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ఆమోదం పొందడం పట్ల వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ కొక్కొండ రమేష్ హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. న్యాయవాదులు న్యాయ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు న్యాయం అందించడంలో ప్రధాన బాధ్యత వహిస్తున్నప్పటికీ, విధులు నిర్వహించే సమయంలో బెదిరింపులు, దాడులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఆమోదం న్యాయవాదులకు గట్టి రక్షణ కల్పిస్తుందని తెలిపారు.ఈ చట్టంలో న్యాయవాదులపై జరిగే శారీరక దాడులు, బెదిరింపులు, ఆస్తుల ధ్వంసం, కోర్టు విధుల్లో ఆటంకం కలిగించే చర్యలను హింసగా పరిగణిస్తూ కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు చెప్పారు. కోర్టులు, ట్రిబ్యునల్స్, పోలీస్ పరిధిలో న్యాయవాదులపై జరిగే దాడులను నాన్-బెయిలబుల్ నేరాలుగా గుర్తించడం ద్వారా దుండగులకు చెక్ పడుతుందని పేర్కొన్నారు.
అదేవిధంగా న్యాయవాదుల భద్రత కోసం పోలీస్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ఈ చట్టం నిర్దేశిస్తోందని తెలిపారు. బాధిత న్యాయవాదులు ఉన్నతాధికారులకు నేరుగా ఫిర్యాదు చేయగలిగే విధానం ఉండటం, వెంటనే విచారణ ప్రారంభం కావడం ద్వారా న్యాయం త్వరితగతిన అందుతుందని అన్నారు.
రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా వారి ప్రతినిధి, బార్ కౌన్సిల్ చైర్మన్, అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయడం, అమలు పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికార కమిటీని ఏర్పాటు చేయడం ఈ చట్టంలోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు.
న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, జూనియర్ అడ్వకేట్లకు స్టైపెండ్, రిటైర్డ్ వారికి పెన్షన్, 5 లక్షల వరకు ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేయడం సానుకూల పరిణామమని అన్నారు.
ఈ చట్టం ద్వారా న్యాయవాదులపై దాడులు, బెదిరింపులకు చట్టపరమైన అడ్డుకట్ట పడటమే కాకుండా కోర్టు పరిసరాల్లో భద్రతా వాతావరణం ఏర్పడి, న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.
ఈ చట్టం ఆమోదానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యులు లేని సభ- తూతూ మంత్రంగా 71వ వార్షిక నివేదిక

## విశాల సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్జీవండ పెండింగ్ రుణాలపై చర్చే లేరు




**ఎల్కతుర్తి/మార్చి 25 (జర్నలిస్ట్ వార్త):**
ఎల్కతుర్తి విశాల సహకార సంఘం 71వ వార్షిక నివేదిక సమావేశం సభ్యుల హాజరు లేక తూతూ మంత్రంగా ముగిసింది. సర్వసభ్య సమావేశం పేరుతో నిర్వహించిన ఈ మహాసభలో సభ్యుల స్పందన లేకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. కీలక అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక, ఖాళీ కుర్చీలతోనే పరిమితమైంది. 1957లో పోల్సాని నరసింగరావు స్థాపించిన ఈ సంఘం దాదాపు ఏడు దశాబ్దాల చరిత్రను కలిగి ఉంది. ప్రస్తుతం సంఘంలో 5,540 మంది సభ్యులు ఉండగా, వాటాదనం రూ.1 కోటి 92 లక్షల 31 వేల 382గా ఉంది. సభ్యుల వద్ద నుంచి రావలసిన రుణాలు రూ.13 కోట్ల 31 లక్షల 27 వేల 174గా ఉండటం గమనార్హం. సంఖ్యల పరంగా సంఘం అభివృద్ధి దశలో ఉన్నట్లు కనిపించినప్పటికీ, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.గత పాలకవర్గం పదవీకాలం 2025 డిసెంబర్ 19తో ముగియగా, రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలపాటు పొడిగింపు ఇచ్చింది. అయినప్పటికీ రైతుల వద్ద పెండింగ్‌లో ఉన్న రుణాలను వసూలు చేయడంలో అప్పటి అధ్యక్షుడు శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలోని పాలకవర్గం విఫలమైందని సభ్యులు ఆరోపిస్తున్నారు.పదవీకాలం ముగిసిన అనంతరం సంఘానికి ఇన్‌చార్జిగా మహమ్మద్ అఫ్జలోద్దీన్‌ను నియమించారు. ప్రస్తుతం సంఘంలో సిబ్బందితో కలిపి ఏడుగురు పనిచేస్తుండగా, వారికి నెలకు సుమారు లక్ష రూపాయల వేతన భారం పడుతున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఆదాయం పెంచే దిశగా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నప్పటికీ, వసూళ్లలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.
ఇదిలా ఉండగా, సంఘ అభివృద్ధి కోసం పెట్రోల్ బంక్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని గత పాలకవర్గం ప్రతిపాదనలు సమర్పించినట్లు మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తెలిపారు. వాటిని అమలు చేస్తే ఆదాయ వనరులు పెరిగే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు.

**సభ్యుల నిరాసక్తతే ప్రధాన సమస్య:**
సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరుకాకపోవడం సహకార వ్యవస్థలో చైతన్యం తగ్గిన సంకేతంగా భావిస్తున్నారు. సంఘ భవిష్యత్తును నిర్ణయించే సమావేశాలు నిర్జీవంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.
మొత్తం మీదడఅంకెల్లో అభివృద్ధి కనిపించినా, వ్యవహారంలో లోపాలు స్పష్టంగా బయటపడుతున్నాయి. సభ్యుల భాగస్వామ్యం పెరగకపోతే, పెండింగ్ రుణాల వసూళ్లు కఠినతరం చేయకపోతే సంఘ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

